# గోంగూర జిందాబాద్!

'ఏకలవ్య'



**మా అనితకు గోంగూర అంటే ప్రాణం. పాత సినిమాలూ, పాటలూ, స్నేహితులూ, కబుర్లూ, మనస్తత్వ విశ్లేషణలూ, ఇంగ్లీషు నవలూ... ఇవన్నీ ఎంత ఇష్టమో, అంతకంటే గోంగూ రంటే ఇష్టం.**

వివిధ నదులు చేరి ఒకే సముద్రంలో కలసినట్టుగా వేర్వేరు ఊళ్ళ నుంచివచ్చి యూనివర్సిటీలో వేర్వేరు డిపార్ట్‌మెంట్స్‌లో చేరిన మేం నల్గురం హాస్టల్లో ఒకే రూమ్‌లో ఉంటున్నాం. మా చదువు మొదలుపెట్టి నాల్గునెలలు కాలేదు. పాఠాలపట్ల శ్రద్ధ రవ్వంతయినా పెరగలేదు. కాని మా నల్గురి స్నేహం అచిరకాలంలోనే "ఇంతింతై, వటుడింతయై" అన్నట్లుగా పెరిగిపోయింది.

దానా దీనా నల్గురం ఒకేసారి కాలేజీకి పోవడం, క్లాసు కొట్టేయడం, అరపా డవపా క్లాసులెగ్గొట్టి సినిమాలకూ తదితరమైన వాటికిపోవడం ప్రోగ్రెసివ్‌గా జరుగుతోంది.

అన్నాళ సాయంత్రం ఎప్పటిలాగే నల్గురం చెట్టాపట్టాలేసుకుని డైనింగ్ హాల్‌కు పోయాం. "తినగ తినగ వేము తియ్యనగును" అని సుమతీ శతకకారుడు సెలవిచ్చారు. అతగాడిని హాస్టల్లో పెట్టి శతకం వ్రాయమనాల్సింది. హాస్టల్లో భోజనం తినగా తినగా అసలు భోజనం మరిచిపోతారని నా నమ్మకం.

ఖాళీగా వున్న టేబుల్ దగ్గరికి పోయి కూర్చున్నాం. సర్వర్ ఎప్పుడొస్తాడో ఎవరికీ తెలియదు. కబుర్లలో మునిగిపోయాం. కాసేపటికి దయగల్గిన సర్వరు వచ్చి తెచ్చినవి వడ్డించుకుపోతున్నాడు.

యథావిధిగా రుచి లేని కూరలు కలుపుకుని అన్నం తినబోతూండగా "గురూజీ" అని పిలవబడే మా గ్రూప్‌లో విజయ ఉన్నట్టుండి చేతిలో ముద్ద వదిలేసి "గోంగూర" అంటూ అరిచింది - ఆర్కిమెడీసు "యురేకా" అని అరిచినట్లు.

మా అందరికీ తక్కువ వెళ్లింది. రూమ్‌లో గోంగూర పచ్చడి వుంది- సుజాత వాళ్ళింటి నుంచి తెచ్చినది.

"ప్లీజ్, తెచ్చిపెట్టు" అనిత నావైపు తిరిగింది.

చివర్న కూర్చున్నానేమో, చివాల్న లేచి రూమ్‌కు పరుగెత్తా. వింబుల్డన్ ఛాంపియన్‌లా గోంగూర పచ్చడి సీసాతో తిరిగొచ్చి విజయగర్వంతో వాళ్ళ ముందుంచాను. అందరం తలాకాస్త వేసుకున్నాం. అయితే మా అనిత ఆఖర్న సీసాను దొరకపుచ్చుకుని చెంచాపై చెంచా వేసుకుంటూ, ఇంక కూర, పులుసు వేటి జోలికి పోవడం లేదు. కారం జాస్తిగా ఉన్నపచ్చడిని అనిత ఆలాతింటున్న తీరు చూస్తుంటే సుజాతకు గుటక మ్రింగుడుపడక గ్లాసెడు నీళ్ళు గడగడా త్రాగేసింది.

"అనితా, కాస్త తగ్గించు, అసలే వేసవి కాలం, కళ్ళు మండగలవ్" మా గురూజీ ఉండబట్టలేక హెచ్చరించారు.

చివరికి పెరుగూ అన్నంలో కూడా గోంగూరను కలిపేస్తుంటే నేను చెయ్యడ్డు

పెట్టాను. "ఇక ఇవాల్టికి చాలు!" నా మాట పూర్తి కాలేదు. అనిత నా చెయ్యిని వెనక్కి నెట్టింది "నువ్వాగు" అంటూ. ఇలా కాదని సుజాత నీసాను వెనక్కి లాగబోయింది. అనిత సీరియస్‌గా "చూడు సుజాతా. అలా గోంగూరను నా నుంచి వేరు చేయడం నీకు న్యాయం కాదు" అంటూ కళ్ళెర్ర జేస్తూ చెప్పిన ఆ డైలాగ్‌కు మేమంతా ముక్కుపై వేలేసుకుని చూస్తుండిపోయాం.

రెండు నిమిషాల తర్వాత వేలు తీసి "ఇదేం బాగుండలేదు" గొణిగింది సుజాత.

"ఏమిటి బావుండలేదు?" అంది అనిత.

"ఖచ్చితంగా ఇది మమ్మల్నీ, మా స్నేహాన్నీ అవమానించినట్టే లెక్క" గురూజీ ఖండితంగా చెప్పారు.

అనిత తెల్లబోయింది.

"నేను గోంగూర పచ్చడి వేసుకోవడానికీ, స్నేహానికీ సంబంధమేమిటి?"

"ఎందుకు లేదూ. నీకు మా మాటంటే లక్ష్యం లేదు కనుక" సుజాత అందుకొంది.

"మీరింత చిన్న విషయాన్ని పట్టుకు వేలాడ్డం బావుండలేదు" అనిత లేచి సింక్ వైపు వెళ్ళింది.

అందరం రూమ్‌కు చేరాం. ఎందుకో గానీ గోంగూర పచ్చడిమీద మా కబుర్లు ఆగలేదు. అనితను తలోరకంగానూ కామెంట్ చెయ్యసాగాము. అనిత లేచి వెళ్ళి 'చేజ్' నవల అందుకుని చదువుకుంటోంది.

ఎందుకో అనితను మరింత ఏడిపించబుద్ధయింది.

"మీకో కథ చెప్తాను" అన్నాను తిరిగ్గా టేబుల్ అంచున కూర్చొని.

"బాబోయ్ వద్దు" సుజాత రుసుసుకుని తన 'లా' పుస్తకాలు చేతిలోకి తీసుకుంది.

"ఇంతకన్నా మా ఫిలాసఫీ బోరే నయం"

# విభూతి యోగం

(శివగీత)



వరుడా!

వరి ధాన్యాలలో
ఢిల్లీ భోగాలూ:

పప్పులలో
కందిపప్పూ:

పొట్ల జాతిలో
పిచ్చికపొట్లను:

చీరలలో
నేతచీరనూ:

కాకరలలో
ఆగాకరనూ:

దేవులలో
మహాదేవుడనూ.

నేనే అని,
తెలుసుకో!



— పైడిపాటి సుబ్బరామశాస్త్రి

మా గురూగారు ఫిలాసఫీ పుస్తకాలు తెరిచారు.

నాకు ఒళ్ళు మండిపోయింది. నేనెంతో ఉత్సాహంగా కథ చెప్తానని ముందుకొస్తే, ఇలా చేస్తారా అని!

"చదువుమీద మీకింత శ్రద్ధా? సరే కాచుకోండి! నేను మీకిష్టమైన తలత్ పాట ఎత్తుకుంటున్నా" అని బెదిరించా. అది వజ్రాయుధమే. తలత్ పాటలంటే గురూగారికి ప్రాణం మరి. నేను నా గంధర్వ కంఠంతో ఆ పాటను ఖూనీ చేయడం ఎంతమాత్రమూ సహించలేక "సరే, అఘోరించు" అని సెలవిచ్చారు.


నేను గొంతు సవరించుకుని ముందు మైకు ఉన్నట్టుగా ఫీలై, హుందాగా ఓరకంట ఆడియన్స్ వంక చూశాను. చెప్పొద్దూ సుజాతా, అనితా కూడా పుస్తకాల్లోంచి ఆసక్తిగా ఇటే చూస్తున్నారు. నా ఉత్సాహం ఇనుమడించింది. అనితను ఏడిపించడానికి ఇదే అవకాశం.

"అనగా అనగా ఓ ఊర్లో ఓ అందమైన అమ్మాయి. పేరు అనిత."

"ఓహో, నా గురించేనా" అనిత పుస్తకం పడేసి, ఎటెన్షన్‌లోకి వచ్చింది.

"అవును. మధ్యలో అడ్డురాకండి.... అనిత అన్నింట్లోనూ చురుకైన అమ్మాయి చదువులో ఫస్ట్...గోల్డ్ మెడలిస్టు. డిబేట్సులో ఫస్ట్....తనకు వచ్చిన బహుమతులు లెక్కలేనన్ని....మంచి చమత్కారి. వెన్నలాంటి మనసు...ఎంతోమంది స్నేహితులు ఆమెను చూసి అబ్బురపడతారు. అలాంటి అనితకు వున్న ఒకేఒక్క బలహీనత గోంగూర. ఆమెకు గోంగూరతో చేసిన కూరా, పచ్చడీ ఏమైనా సరే చాలా ఇష్టం.

"అనిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ ముగించి ఉద్యోగ ప్రయత్నాల్లో పడింది.. వాళ్ళమ్మగారు మాత్రం పెళ్ళి సంబంధాలు వెతుకుతున్నారు. ఏ సంబంధమైనా అనిత ఏదో వంకతో తిరగ్గొడుతోంది. కారణమేమిటి చెప్మా అని ఎంత రీసెర్చి చేసినా వాళ్ళమ్మగారికీ, అన్నయ్యకూ అర్థం కాలేదు. ఇదిలా వుండగా యథాలాపంగా ఓ కుర్రాడ్ని గురించి ఓ సారి అనితకు చెప్పగానే ఒప్పుకుంది. వాళ్ళింట్లో వాళ్ళ మనసులు కుదుటపడ్డాయి. చకచకా ప్రయత్నాలు చేసి, ఆ



సంబంధాన్ని నిశ్చయించి వైభవంగా వివాహం జరిపించారు. పెండ్లికొడుకు గోపాలం మంచి చదువు, అందమూ కలవాడు. ఎమ్ ఈ. చదివి, జూనియర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు.

"తొలిరాత్రి అతగాడు అనితను ఏకాంతంలో అక్కున చేర్చుకుంటూ "నాలో ఏం చూసి ప్రేమించావు అనితా" అడిగాడు తన్మయంగా.


"మీ పేరు చూసి."

"నా పేరులో ప్రత్యేకత యేముంది!" ఆశ్చర్యపడ్డాడు.

"మీ పేరులో కాదు. ఇంటి పేరు."

అతని పూర్తి పేరు గోంగూరగోపాలం.

వెయ్యి వోల్టుల విద్యుత్ ప్రవహించి షాక్ తగిలినట్టుగా తక్కున అనితను వదిలివేశాడు.




"వ్హాట్ .... న.... న్ను.... నన్నుగాక నా పేరును ఇష్టపడ్డావా?" బాధతో విలవిల్లాడిపోసాగాడు. అనిత కంగారుపడి మంచి నీళ్ళు అతనికివ్వబోయింది. "వద్దు...." అంటూ తోసేశాడు. "నేనిది భరించలేను... అనితా.... భరించలేను" అన్నాడు ముఖాన్ని విషాదంగా పెట్టుకుని.

"ఏమండీ ఒంట్లో బాగా లేదా ?" అనిత ఆందోళనగా అడిగింది.

"కాదు మనసులో" అన్నాడతను భారంగా మంచంకోడు పట్టుకుని.

"ఏమయింది ?"

"నువ్విలా అనడం నాకేం నచ్చలేదు."

"ఎలా అనడం?"


"నాకన్నా నా పేరే ఇష్టమనడం."

"అవునూ! తప్పేం ఉందీ - నాకు గోంగూర అంటే ప్రాణం. మీ ఇంటిపేరు వినగానే వెంటనే అందుకే ఒప్పేసుకున్నానూ"

"అదే నాకు నచ్చలేదు. గోపాలం.... 5అంగుళాల 10అంగుళాలు, మంచిచదువూ అందమూ — వీటిలో దేనికీ విలువ లేనట్టు ఆఫ్ట్రాల్ ఇంటిపేరు నీకు నచ్చడం ఏమిటి? నీకు నాకన్నా గోంగూరే ముఖ్యమా ?" అదేదో తేలిపోవాలి అన్నట్టు అడిగాడు.

"అనితకు రోషంతో ముక్కుపుటాలెగిరబడ్డాయి.

"అవును. ముఖ్యమే" అంది— తన ప్రియతమ వస్తువు గురించి అతనలా వెటకారంపుగా అడగటం ఎంత మాత్రమూ సహించ



(40వ పేజీ తరువాయి)

నర్తించిన స్వర్ణముఖి భరత నాట్యానికి ఎనలేని కీర్తి ప్రతిష్ఠలను సముపార్జించింది. అఖిలభారత రంగస్థల కళాకారుల రెండవ సమావేశం(1980-లూధియానా)లో నాట్యం చేసిన స్వర్ణముఖికి పంజాబ్ రాష్ట్రం తమ అత్యున్నత 'షోకోబాయ్' అవార్డును బహూకరించింది.

1980లో జరిగిన 2వ అంతర్జాతీయ తమిళ సాంస్కృతిక సమావేశంలో నాట్యం చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం స్వర్ణముఖిని మారిషస్‌కు పంపింది.

తమిళనాడు 'ఇయల్ఇసై నాటక మంద్రం' 1981 జనవరి 26న ఆమెకు విఖ్యాత "కలైమా మణి" అవార్డును బహూకరించింది.

"అత్యుత్తమ శ్రేణికి చెందిన నృత్తం. నృత్యాంశాలను యీమె ప్రకటిస్తుంది": "ఊపిరి పీల్చడం అంత సహజంగా నాట్యం చేయడం నేర్చిన అరుదైన నర్తకి. అత్యంత క్లిష్టమైన తాళాలను ఎంత అనాయాసంగా, అవలీలగా ప్రదర్శించగలదంటే, ఆమె నిలువెల్లా నృత్యం ప్రవహిస్తున్నట్లనిపిస్తుంది" అంటూ వివిధ పత్రికలు చేసిన ప్రశంసలు స్వర్ణముఖికి అత్యంత సహజంగా అమరిపోయాయి.

స్వర్ణముఖిలో అద్భుతమైన లయజ్ఞానం ద్యోతకమౌతుంది. తన దేహాన్ని ఏ ఆకారంలోకైనా ఆమె మెలితిప్పగలదు. ముడి వేయ గలదు. మలచగలదు.

'స్వర్ణముఖి భరత నాట్య కరణాలయ' పేరుతో తాను స్థాపించిన నాట్య పాఠశాల ద్వారా, భరతనాట్యంలోని క్లిష్టమైన మెళకువలను ప్రత్యేకంగా అభ్యసించ వచ్చిన దేశ, విదేశీ విద్యార్థులకు కుమారి స్వర్ణముఖి ఆచార్యత్వం వహిస్తోంది.

అయితే ముక్తాయింపుగా చెప్పవలసిన ముఖ్యమైన అంశం—కరణాల ప్రదర్శనలో తాను సాధించిన నిరుపమాన ప్రతిభను స్వర్ణముఖి ఒక ప్రదర్శనలో ఒకటి, రెండు అంశాలకు మాత్రమే పరిమితం చేసి, నృత్తనృత్యాల సూక్ష్మాంశాల పట్ల దృష్టిని లగ్నం చేయడం ద్వారా ప్రదర్శనకు హుందాతనంతో పాటు తగు మాత్రపు మనోరంజకత్వాన్ని జోడిస్తుంది. అంటే ప్రాచీన సంప్రదాయ నియమాలను, సౌందర్య స్పృహను మనోహరంగా ఏకీకృతం చేయడం ద్వారా ప్రేక్షక వర్గాన్ని తన్మయుల్ని చేస్తుంది.

—ఘంటసాల నిర్మల

లేకపోయింది.

"అంతేనా...." అతను దెబ్బతిన్నట్టు చూశాడు.

"అంతే!" ఖచ్చితంగా చెప్పేసింది అనిత.

అంతే! ఇన్సాట్ 1-ఎ అంతరిక్షంలోకి దూసుకుపోయినట్టు ధళాల్న తలుపు తీసుకుని, స్టేషన్‌వైపు దూసుకుపోయాడతను.

"ఈ అలికిడికి వరండాలో పడుకున్న గోపాలం అత్తగారికి మెలకువ వచ్చింది. అనిత గది తలుపులు తెరిచి వున్నాయి. అనిత మెల్లిగా నడుస్తూ తల్లిదగ్గరికి వచ్చింది.

"ఏమిటే చిన్నీ" ఆవిడ గాభరాపడ్డారు. అనిత జరిగిందంతా వివరించింది.

"చిన్నీ! జీవితంలో గోంగూర ఎంత ముఖ్యమో భర్త కూడా అంత ముఖ్యమే. ఆలోచించు తల్లీ" అన్నారావిడ గాద్గదికంగా.

"హూ..ఆడపిల్లకు భర్త ఎంతముఖ్యమో ఆత్మగౌరవం అంతే ముఖ్యం" తల్లికి తీసిపోకుండా డైలాగ్ చెప్పింది.

"నేను నా ఆత్మ గౌరవాన్ని చంపుకోలేనమ్మా. చంపుకోలేను. ఉద్యోగం చేసుకుని నా కాళ్ళమీద నేను నిలబడతాను" అంటూ తల్లిప్రక్కనే చతికిలబడింది.

తల్లి విసుక్కుంటూ లేచి వెళ్ళి ఆదమరచి నిద్రపోతున్న శేఖరాన్ని లేపబోయింది. అతడికి క్రికెట్ పిచ్చి. సరిగ్గా ఆ సమయంలో సిక్సర్ కొడుతున్నట్టుగా కల.... బలంగా చేతిని గోడకేసి కొట్టాడు. దాంతో మెలకువ వచ్చింది. ఎదురుగా తల్లి కన్పించేసరికి అయోమయంగా చూశాడు. తల్లి రెండు ముక్కల్లో అనిత నిర్వాకం చెప్పి, స్టేషన్‌కు పొమ్మంది.

అతగాడు బౌల్ చేయబడ్డ బంతిలా స్టేషన్‌కు విసురుగా వెళ్ళి ట్రైన్ ఎక్కబోతున్న బావగార్ని వెనక్కులాగేడు. వారిద్దరికీ, కొంతసేపు వాగ్వాదాల బౌలింగ్, బ్యాటింగుల్లా జోరుగా జరిగాయి.

"ఇకనుంచి మీ చెల్లెలికీ,నాకూ సంబంధం లేదు" అంటూ కదుల్తున్న ట్రైన్ ఎక్కేశాడు గోపాల్.

క్లీన్ బవుల్డు అయిన బ్యాట్స్‌మన్‌లా కాళ్ళీడ్చుకుంటూఇంటిదారిపట్టాడు.అతనికా క్షణంలో వేదాంతపు వైరాగ్యం అబ్బింది.

—"ఈ ప్రపంచంలో ఇల్లే ఒక పెవిలియన్. బయట కెళ్ళిన ప్రతివాడూ ఔటయ్యాక తిరిగి లోపలికే చేరుకుంటాడు."

* * *

"సుమారు నాలుగేళ్ళ తర్వాత—

అనితచాలామారింది.చేస్తున్న ఉద్యోగం మానేసింది. ఆమెకు అనుకోకుండా చాలా ఆస్తి కలిసివచ్చింది. దాంతో కొన్నివందల ఎకరాల్లో గోంగూర మొక్కల్ని నాటి గోంగూర ఎస్టేట్‌ను తయారుచేసింది.

గోంగూరతో వివిధ రకాల తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పింది. గోంగూర పచ్చడి తయారీకి ఆఫ్యాక్టరీ పేరుపొందింది.

అన్ని వ్యవహారాలు స్వయంగా చూసుకోవడంలో ఆమెకు విశ్రాంతి తక్కువయింది అంతేకాదు, ఆమె మునుపట్లా సంతోషంగా కూడా లేదు.

ఓరోజు ఫాక్టరీ అన్ని విభాగాలు చూస్తూ వెళుతోంది అనిత. అది గోంగూర కాడల్నుంచి ఆకుల్ని వేరుచేసే విభాగం.అక్కడ ఓ వ్యక్తి తలవంచుకుని పని చేస్తున్నాడు. ఆమెకాళ్ళు నిలిచిపోయాయి..."గోపాలం... ఇక్కడ.... అసాధ్యం....!" మాట రానట్టు స్తంభించిపోయింది.

తలెత్తి చూసిన గోపాలమూ అంతే. ఆశ్చర్యంగా చూస్తున్నాడు. కాస్సేపటికి తేరుకుని ఆమె నెమ్మదిగా తన ఆఫీస్‌కు వెళ్ళిపోయింది. ఆ రాత్రి నిద్రపట్టలేదు. గతం గుర్తొచ్చి బాధపడిపోసాగింది. తన మొండితనమే ఇలా తెచ్చింది. క్షమాపణ వేడుకోవాలి అనుకుంది. కాని ఆత్మాభిమానం ఆ పని చెయ్యనివ్వదుగదా!

అటు గోపాలమూ అంతే. పశ్చాత్తాపపడుతున్నాడు జరిగిందానికి. నిజానికి ఆ రోజు గోంగూరగురించి తనంత పట్టింపుగా మాట్లాడకపోతే ఇలావిడిపోవాల్సిరాకపోను. చిత్రమేమిటంటే, అలా విడిపోయాక అతనికి గోంగూర అంటే ఇష్టం ఏర్పడింది. అనిత తరచూ గుర్తొచ్చి పని వేళల్లో పరధ్యానంగా ఉండేవాడు. ఓ రోజు అతని అశ్రద్ధవల్ల అతను పనిచేస్తున్న ఫ్యాక్టరీలో పెద్ద ప్రమాదం సంభవించింది. దాంతో అతని ఉద్యోగం ఊడింది. మరెక్కడా దొరకలేదు. ఎట్టకేలకు ఈ ఫ్యాక్టరీలో చిన్న ఉద్యోగం దొరికింది. తనఇంటి ఆవరణలో విస్తారంగా,గోంగూరమొక్కల్ని పెంచుకున్నాడు,కనీసంవాటినిచూస్తేనయినా ఓదార్పుగా ఉంటుందని.

"ఆ మర్నాటి నుంచీ ఏదో వంకన అనిత అతడ్ని చూస్తూనే వుంది. అతనూ అంతే. కాని మాట్లాడుకోవడంలేదు. ఓ రోజు అతను కన్పించలేదు. మర్నాడు అంతే. అలా వరుసగా అయిదు రోజులు. ఆరో రోజు ఇక ఉండబట్టలేక సూపర్‌వైజర్ను అడిగింది. గోపాలానికి వారం నుంచీ జ్వరమని అతను చెప్పగానే గాభరా పడింది. ఎడ్రస్‌కనుక్కొని గోపాలం ఇంటికెళ్ళింది.

ఇంటి ఆవరణలో గోంగూర మొక్కలు ఆమెకు స్వాగతం పలికాయి. సంతోషమూ

ఆశ్చర్యమూ ఒక్కసారే ఉక్కిరిబిక్కిరి చేశాయి. 'ఏవిటి. గోపాలం గోంగూర మొక్కల్ని పెంచుతున్నాడా!! అయితే ఇది వరకులా కాదు మారిపోయాడు' అను కుంటూ లోపలికి అడుగు పెట్టింది.

మంచాన్ని అంటిపెట్టుకుని నీరసంగాపడు కున్న గోపాలాన్ని చూడగానే ఆమె విగ్రహం సడలిపోయింది. తన్నుకున దుఃఖం వచ్చి, కుళాయి తిప్పేసింది.

"అనితా.... వచ్చావా.... నా కోసం వచ్చావా" అన్నాడు గోపాలం.... సంతో షంతో తడబడ్తూ.


అనిత కుళాయి తిప్పడం మాని. కన్నీళ్ళు తుడుచుకుంటూ. "అవును గోపాలం వచ్చాను! నీ కోసం వచ్చేశాను!!" అంది నవ్వేందుకు ప్రయత్నిస్తూ!

అంతటితో కథ సుఖాంతం.

నీతి : ఇంటింటా ఓ గోంగూర మొక్క సంసారానికి దోహదకారి."

* * *

కథ ముగించి అందరివంకా చూశాను. ఎవరూ చప్పట్లు కొట్టలేదు. మా గురూజీ మెల్లిగా ఖుణం తట్టి "బాగుంది కథ"




అంటూ ఆశీర్వదించారు.

"చప్పగా ఉంది" అనిత వెక్కిరించింది.

"అదిద్దాలాడకు. నీ పైనా పెమ్మి పొగలదు. బ్రహ్మాండంగా ఉంది కథ.... మళ్ళీ ఆ మాటకొస్తే గోంగూర పచ్చడిలా" అప్పుడు చప్పట్లు మ్రోగాయి.

ఈ గోలకు వార్డెన్‌కు విశ్రాంతి భంగ మైంది కాబోలు. విసుక్కుంటూ మా రూమ్ వైపు మందగమనంతో వస్తోంది. అంతటితో గపచిప్!

